జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ ఆదివారం 16 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 195 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**ఉమ్మడి జిల్లాలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు**

**వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు**

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**కామారెడ్డి/ కంఠేశ్వర్, ఆగస్టు 15**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్‌తోపాటు జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు జాతీయ నేతల విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి.హన్మంతరావు హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన శకటాలను, స్టాళ్లను పరిశీలించారు. ఉత్తమ సేవలను అందించిన పలువురికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో నిజామాబాద్ ఇన్‌చార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా, కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, నిజామాబాద్ సీపీ సాయిచైతన్య, కామారెడ్డి ఎస్పీ రాజేశ్ చంద్ర, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# 'స్మార్ట్'రేషన్ కార్డుల పంపిణీ షురూ..

**నిజామాబాద్ జిల్లాలో 4.77 లక్షల కుటుంబాలకు కార్డులు మంజూరు**



**కంఠేశ్వర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపి ణీ కార్యక్రమం నిజామాబాద్‌లో శనివా రం ప్రారంభమైంది. నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి.. రూరల్, అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేశ్‌రెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి పలువురు లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. ఇన్‌చార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లాలో 4.77 లక్షల కుటుంబాలకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర మేయర్ ఉమారాణి, సీపీ సాయిచైతన్య, డీఎఫ్‌వో ప్రశాంత్, అధికారులు శుభం నగ్రాలే, గీత, దిలీప్‌కుమార్, ఆర్డీవో రాజేంద్రకుమార్, నాయకులు తారిక్ అన్సారీ, గంగాధర్, సురేశ్, రేషన్ లబ్ధిదారులు, డీలర్లు పాల్గొన్నారు.

# పిస్కూల్‌గుట్ట, పోతంగల్ కుర్దులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**గాంధారి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పిస్కూల్‌గుట్ట, పోతంగల్ కుర్దు గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.పిస్కూల్‌గుట్ట తాండ గ్రామపంచాయతీ భవన్‌లో సర్పంచ్ బాదావత్ రేనాబాయి--రాములు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డాక్టర్ రేపని జ్యోతిశ్రీ, ఉపసర్పంచ్ దేవసోత్ రాందాస్, వార్డు సభ్యులు కోమటి భవసింగ్, అంగోత్ భులి జగన్, గ్రామపెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.మండలం లోని పోతంగల్ కుర్దు గ్రామంలో సర్పంచ్ సంతోష్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి వనజ, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఎస్సెస్సీ టాపర్లకు ప్రతిభా పురస్కారాలు






**బాల్కొండ,(ప్రజాజ్యోతి) ఆగస్టు15** బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అంబరాన్నంటాయి. పాఠశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలు దేశభక్తి,జాతీయ భావాన్ని ప్రతిబింబించేలా సాగడంతో కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, ప్రముఖులు, ఉపాధ్యాయులు అభినందించారు.ప్రతి సంవత్సరం పాఠశాల తరఫున ఎస్సెస్సీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లకు అందజేస్తున్న ప్రతిభా పురస్కారాలను తోపారం మోహన్ అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు జాతీయ భావాన్ని, దేశభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు,పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు బట్టు రాజేశ్వర్

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 15** బాల్కొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు సట్ల ప్రవీణ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎందరో మహానుభావుల త్యాగఫలం వల్ల స్వాతంత్ర్యం వచ్చిందని ఆమహనీయులను కొనియాడారు.దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్యశీ తీసుకవచ్చారని, దేశం కోసం వారు చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూనిస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తౌట్ అరవింద్, ఉపసర్పంచి గాండ్ల రాజేందర్,యూత్ మండల ఉపాధ్యక్షుడు పెసరి వివేక్ ఆనంద్, పార్టీ నాయకులు కుందారం శ్రీనివాస్, పుప్పాల విద్యా సాగర్, అఫ్సర్ అజీజ్,మాజీ ఉపసర్పంచి షేక్ వాహబ్,వార్డు సభ్యులు పిట్ల దయాకర్, పుల్లాయి నవీన్ కుమార్,పిట్ల సాయి చరణ్ తేజ,రహీం, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లు మహమ్మద్ అన్వర్, సయ్యద్ మాజారోద్దీన్, మాజీ వార్డు సభ్యులు సయ్యద్ రియాజ్ అలీ,గడ్డం రవి,మార పురుషోత్తం,నాయకులు గంగమల్లు, అరేపల్లి గంగాధర్, మేక సతీష్,పిప్పెరా అశోక్,బండి మల్లేష్ యాదవ్, షేరు,లోచరం వినీష్,మెట్టు అశోక్, గడ్డం సన్నిత్ యాదవ్, ధోన్ పాల్ సాయన్న, షేక్ ఆరఫ్, విట్ఠల్, ద్యావతి రాజ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం.

.... బిజెపి మండల అధ్యక్షులు సరన్.

ఫోటో: జాతీయ జెండా ఆవిష్కరించిన దృశ్యం.



నవీపేట్ (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బిజెపి మండల అధ్యక్షులు ద్యాగసరీన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. ఇకనైనా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి శ్రీకాంత్, మైస రాద,శ్రీనివాస్ గౌడ్, భూషణ్, బండారి రాజశేఖర్ వార్డు సభ్యులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ వరల్డ్ స్కూల్ ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాల్కొండ,(ప్రజాజ్యోతి )ఆగస్టు 15** బాల్కొండలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్, బాల్కొండ శాఖలో స్వాతంత్ర్య దినోత్సవ 80 వేడుకలను దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో హాజరై, వారి త్యాగాలను మరియు దేశభక్తి భావాలను చాటిచెప్పారు. విద్యార్థుల ఆకర్షణీయమైన వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధులపై క్విజ్ పోటీ,దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జె. శ్రీప్రియ కోఆర్డినేటర్ ప్రశాంత్,ఇన్‌చార్జ్ అడ్మిషన్ ఇన్‌చార్జ్ అరుణ,సహ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, కమ్యూనిటీ ప్రొఫెషనల్స్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల చక్కటి ప్రదర్శనలకు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది ఎంతో చురుకుగా పాల్గొన్నారు.విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యత, క్రమశిక్షణ మరియు దేశ సేవా భావాన్ని పెంపొందించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జె. శ్రీప్రియ తెలిపారు.

# గంగారం తండాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 15** ఇందల్వాయి: మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రతినిధి సంగీత దిలీప్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సంగీత దిలీప్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. జాతీయ జెండా వెనుక ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం దాగి ఉందని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ బాలయ్య హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధూమ, వార్డు సభ్యులు, గణేష్ బాబూలాల్ బుజ్జి మమత అంగన్వాడి టీచర్ శారదా ఆశా వర్కర్ జ్యోతి, పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ శ్రీను గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చరిత్ర తెలుసుకోవాలి - మాజి ఆర్మీ అధికారి

**బాల్కొండ,(ప్రజాజ్యోతి) ఆగస్ట్ 15** ఈ సృష్టిలో పుట్టిన ప్రతీ వ్యక్తి పుట్టిన ఊరి చరిత్ర తెలుసుకోవాలని నేటి విద్యార్థులు స్వంత ఊరు చరిత్ర తెలుసుకోవల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని,నిజామాబాదు 12 వ ఆంధ్ర బెటలియన్ యన్. సి. సి (ఆర్మీ ) మాజీ ప్రథమ అధికారి నర్సింగ్ రావు విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.శనివారం రోజు ఉదయం 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బాల్కొండ లోని మైనారిటీ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల్ని ఉద్దేశిస్తూ విద్యార్తులు విద్యతో పాటు క్రమ శిక్షణ కలిగి ఉంటేనే నేర్చుకున్న విద్యకు విలువ నిచ్చినట్లు ఉంటుందని గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని గురు శిష్య సంబంధంతో మమేకమై ఉండాలని,అలాగే గురుకులాల్లో ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతి వస్తువును సద్వినియోగశీ చేసుకోవాలని,"నాది నాది యనుచు స్వార్థబుద్ధి కలిగి,కోట్లు కూడబెట్ట కోర్కెల ఐచి,కాసుయైనరాదు కాటికిన్ నీతోడు నిశ్చయంబు గాను నిముషదేవి " పుట్టడం గొప్ప కాదు - పది మందితో గొప్ప వాడు అని పంచుకోవడం గొప్ప అనీ,పేర్కొన్నారు. ఈ కార్య క్రంలో గురుకుల ప్రిన్సిపాల్ జి. మాదూరి సభకు అధ్యక్షత వహించి స్కూల్ విద్యార్తులు విద్యతో పాటు క్రీడల్లో అభివృద్ధి గురించి వివరించారు.అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతితో బహుమతులు అంద జేశారు.ఈ కార్యమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శులు డా,, పవన్ కుమార్, సత్వావె సంతోష్ కుమార్,స్కూల్ కో ర్థిబాటర్ స్రవంతి,ఫిజికల్ డైరెక్టర్ సౌజన్య,పీ. ఈ. టి.సునత , ఉపాధ్యాయులైన హేమలత, స్రవంతి, హేమ, సోని, రమ్యా,శివరశీజని, జ్యోతి,స్రవంతి, మంజుల పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురైన బీఆర్ఎస్ అభ్యర్థి నీమాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 15** ఇందల్వాయి: మండల కేంద్రంలోని జీకే తండా గ్రామపంచాయతీ పరిధికి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి దేగావత్ గబ్బర్ సింగ్‌కు రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్ తగలడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆసుపత్రికి వెళ్లి గబ్బర్ సింగ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గబ్బర్ సింగ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద, సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట చింతల దాస్, నిజామాబాద్ జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రామావత్ మోహన్ నాయక్, షేక్ హుస్సేన్, క్రాంతి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గబ్బర్ సింగ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

# ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఆగస్టు. 15** ఇందల్వాయి: మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవిమోహన్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విధి నిర్వహణలో మృతి చెందిన బీట్ ఆఫీసర్‌కు సంతాపంగా అధికారులు, సిబ్బంది కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ రవిమోహన్ మాట్లాడుతూ అటవీ శాఖ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ సున్నితంగా, బాధ్యతాయుతంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో సిబ్బంది అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, తమపై అనవసరమైన సమస్యలు, ఒత్తిళ్లు తీసుకురావడం సరికాదని ప్రజలను కోరారు. అటవీ పరిరక్షణతో పాటు ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యత అని, ఈ క్రమంలో సిబ్బంది భద్రతకు కూడా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన బీట్ ఆఫీసర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

# అకాల వర్షాలతో దెబ్బతిన్న రహదారిని తాత్కాలిక మరమతులు చేసిన సర్పంచ్





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఆగస్టు.15** ఇందల్వాయి: మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మల్లాపూర్ నుంచి రాంపూర్ వరకు వెళ్లే రహదారి అకాల వర్షాల కారణంగా గుంతలమయంగా మారింది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ దర్శనం మోహన్ ఆధ్వర్యంలో రహదారికి తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ దర్శనం మోహన్ మాట్లాడుతూ వర్షాల కారణంగా రహదారిపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడి, వాహనదారులు, గ్రామ ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రస్తుతం రహదారికి మరమ్మతులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మల్లాపూర్--రాంపూర్ రహదారి సమస్యను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం కోసం నూతనంగా రహదారి నిర్మాణం లేదా పూర్తిస్థాయి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరడమైనది . ప్రజల రాకపోకలకు అనుకూలంగా రహదారిని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ వీవీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జూదారుల అరెస్టు

**ధర్పల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 15** గ్రామ శివారులోని పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు వారి వద్ద నుండి రూ.8,310/- నగదు, 5 సెల్‌ఫోన్లు మరియు 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు

# బినోల సహకార సంఘంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



నవీపేట్: మండలంలోని బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాన్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సహకార సంఘ కార్యదర్శి రమేష్, సంఘ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# నాగంపేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం



**ముప్కాల్, ( ప్రజాజోతి ) ఆగస్టు 15** ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దాసరి గంగాధర్, ఉప సర్పంచ్ పంతంగి మదన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంల గ్రామపంచాయతీ కార్యదర్శి మంచిర్యాల కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ సార్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విద్యార్థుల దేశభక్తి నృత్యాలు, గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా స్వీట్లు పంపిణీ చేశారు.

# గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం.



**ముప్కాల్, ( ప్రజాజోతి ) ఆగస్టు 15** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని జెండా స్థూపం వద్ద గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కట్ట మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులందరూ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించి దేశభక్తి గీతాలు ఆలపించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు కట్ట మహేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు అందరూ కలిసి జెండా వందనం చేయడం విశేషం.

# సిసి డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్



**రెంజల్, ఆగస్టు 15(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల ఎస్సి,మైనార్టీ కాలనీలో శనివారం రోజున ఆగస్టు 15 సందర్భంగా సిసి డ్రైనేజీ పనులను మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు లచ్చావార్ సుహాసినినితిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో గల ఎస్సి,మైనార్టీ కాలనీలో సీసీ డ్రైనేజీలకు ఆగస్టు 15 సందర్భంగా భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ సిసి డ్రైనేజీల నిర్మాణాన్ని జిపి నిధుల ద్వారా చేస్తున్నామని ఆమె తెలియజేశారు. అలాగే గ్రామంలో గల ప్రతి ఒక్క సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుదామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి,వార్డు మెంబెర్స్ దెబ్బడ రాజు, గంగాధర్, అశోక్, సాబీత్, విజయ, ఆసియా బేగం,గ్రామ పెద్దలు కుర్మా సాయిలు, జాడి సాయిలు, ప్రేమ్ కుమార్, రాకేష్,శంషొద్దిన్,రవి, కిషన్,సంతోష్, కాలానివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ఆర్డిఓ ఎం. విజయ కుమారి భోధన్ అంబేద్కర్ చౌరస్తాలో 101. అడుగుల త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు





**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 15..** బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా, ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆర్డిఓగారికి; సదరు సేవ సమితి వారు, శాలువా మరియు మెమెంటో తో సత్కరించారు, అనంతరం ఆర్డిఓ ప్రసంగించారు, మునిసిపల్ పారిశుధ్య జవాన్ ల తో కలిసి ఫోటో దిగి, విద్యార్థినులతో కరచాలనం చేసి, స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు వందేమాతర మరియు జాతీయ గీతాలను ఆలపించి, విశ్రాంత జవాన్లను, ఎన్సీవోలను విద్యార్థులను, నగర పౌరులను ఉద్దేశించి ప్రసంగించారు

# కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రెంజల్, ఆగస్టు 15(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. జాతీయ జెండా వెనుక ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం దాగి ఉందని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఉపాధ్యక్షులు అనంత ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏజాస్ హైమద్, మండల మెడికల్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కిరణ్ కుమార్‌కు ప్రశంస పత్రం



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఆగస్టు 15** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భీంగల్ మండల అభివృద్ధికి, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో విశేష సేవలు అందించిన భీంగల్ ఎమ్మార్వో కిరణ్ కుమార్‌కు ప్రశంస పత్రం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కిరణ్ కుమార్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్ చేస్తున్న కృషిని గుర్తించి ఈ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, స్వీటీ సాయి చైతన్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్ట్ 15..** బోధన్ పట్టణంలోని బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 80.వ స్వతంత్రం దినోత్సవం వేడుకలు చాలా ఘనంగా నిర్వహించుకున్నారు భారతీయ జనతా పార్టీ ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తయినందుకు ఎర్రకోటపై గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు భారతచరిత్రలో మొట్టమొదటిసారిగా పూర్తి వందేమాతర గేయాన్ని ఆలపించడం చాలా హార్షనీయమని గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశము అభివృద్ధి పథంలో నడుస్తున్నందుకు దేశ ప్రజలందరూ ప్రధానికి మద్దతుగా నిలబడి దేశం కోసం అమరులైన వీరుల త్యాగాలని స్మరిస్తూ వారి అడుగుజాడలో నడవాలని కోరారూ బోధన్ పట్టణ ప్రజలకు మరియు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకి 80వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, కౌన్సిలర్ కోలిపాక రేణుక బాలరాజు, గుంత గంగాధర్, సీనియర్ నాయకులు ధర్మపురి, హనుమండ్లు చారి, ప్రధాన కార్యదర్శి మిర్జాపూర్ అరవింద్, పేరుక వెంకటేష్, కార్యదర్శి దేవకట్ట శివ, కోశాధికారి పప్పుల వేణు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్, దుర్గాప్రసాద్, గడ్డంశ్రీనివాస్, రవి, హరి, కస్పలింగం,లోశ్రీ అనిల్, రాము , నాగయ్య, ఫణి, సాగర్, శివ, రవికిరణ్, ఉదయ్, బిట్టు, చింటూ, తదితరులు పాల్గొన్నారులి

# స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఖిల్లాలో ఘనంగా జరిగిన జెండా వదనం





**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 15** బాల్కొండ మండల కేంద్రంలోని పురాతన ఖిల్లా దగ్గర 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 1059 లో ఏర్పడిన అల్లకొండ పూర్వ ఖిల్లా ప్రధాన ముఖ ద్వారం వద్ద అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మైనారిటీ,శాంబావి తదితర పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్ జెండా ఎగురవేశారు. అధ్యక్షులు భూసం సత్యనారాయణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగ జెండా ఆవిష్కరణ అనంతరం ఖిల్లా పరిరక్షణ సమితి కార్యానిర్వాహక అధ్యక్షులు బి ఆర్. నర్సింగ్ రావు మాట్లాడుతూ ." అల్లకుండ పురీ రమ్యా నగై: నవబి రావృతా ! తత్రేషా తు మహోయొద అల్లయ్య కొండయ్య ప్రతిష్టితా!! " తొమ్మిది కొండల చేత చుట్టబడి అల్లయ్య కొండయ్య లచే నిర్మిత మైన బాల్కొండ ఖిల్లా పూర్వం రెండవ రాజధానిగ పేరు ప్రాకృతలు ఉన్నాయని ఇంతటి చరిత్ర గల ఊరిలో పుట్టిన మనుషులు ఊరి చరిత్ర మరిచి పోతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు." చరిత్ర తెలిసిన వాడు చరిత్ర కారడే అనీ, చరిత్ర తెలియని వాడు చరిత్ర హీనుడుతో సమానం అని అయన పేర్కొన్నారు."నాది నాది యనుచు స్వార్థబుద్ధి కలిగి,కోట్లు కూడబెట్ట కోర్కెల ణచి, కాసుయైనరాదు కాటికిన్ నీతోడు నిశ్చయంబు గాను నిముషదేవి " పుట్టడం గొప్ప కాదు – పది మందితో గొప్ప వాడు అని పంచుకోవడం గొప్ప అనీ,దేశ స్వాతంత్రశీ తర్వాత ఖిల్లా అభివృద్ధికి నోచు కోలేదని,ఖిల్లాలో పురాతన కట్టడాలు శితిలామౌతున్నా యని అయన ఆవేదన వ్యక్తం చేసారు.ఖిల్లా అభివృద్ధికి గ్రామ పంచాయతీ ద్వారా పలు తిర్మాణాలు చేసి పురావస్తు శాఖ దృష్టికి తీసుక వెళ్లాలని కోరగా సమావేశానికి హాజరైనా బాల్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ మాట్లాడుతూ పూర్వ అల్లకొండ ఖిల్లా అభివృద్ధికి పాటు పడతానని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూరావస్తు శాఖ అగీకరిస్తే ఖిల్లా లో తారు రోడ్డు వేస్తామని అలాగే అల్లకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల్ని సర్పంచ్ కోరారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ జి. రాజేందర్,గ్రామ పాలక సభ్యులు హాజరు కాగా కార్యమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శులు డా,పవన్ కుమార్, సత్వావె సంతోష్ కుమార్,నవీన్, బాల్కొండ బి. జె. పీ అధ్యక్షులు అంబటి నవీన్,సాయికిరణ్, సిరియాల జగన్,తోట నాగేష్,నగేష్,అంబటి కిషన్ పాల్గొన్నారు.

**బాల్కొండ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవాలు**

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బాల్కొండ తహసీల్దర్ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి,మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ నాయక్ ఫైర్ స్టేషన్ తదితర కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేశారు, ఉదయం 8 గంటల నుండి బాల్కొండ పట్టణంలో మైనారిటీ, శాంబావి,వెంకటేశ్వరా, మదర్ థెరిసా,కృష్ణవేణి తదితర పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పుర విధుల్లో కావాతు నిర్వహించారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రెంజల్, ఆగస్టు15(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అంబరాన్నంటాయి. పాఠశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలు దేశభక్తి,జాతీయ భావాన్ని ప్రతిబింబించేలా సాగడంతో కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, ప్రముఖులు, ఉపాధ్యాయులు అభినందించారు.ప్రతి సంవత్సరం పాఠశాల తరపున ఎస్సెస్సీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లకు అందజేస్తున్న ప్రతిభా పురస్కారాలను పాఠాశాల ప్రిన్సిపాల్ శ్యామల అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు జాతీయ భావాన్ని, దేశభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు,పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీద జెండా ఆవిష్కరణ



**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 15** బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 80 స్వతంత్ర జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి చిన్నారుల కు,బిఆర్ఎస్ కార్యకర్తలకు స్వతంత్రం కోసం పోరాటం చేసిన స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకోవడం జరిగింది.అనంతరం స్వీట్స్ పనులు బహుమతులను పిల్లలకు అందజేయడం జరిగింది.

# ఎడపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**ఎడపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దత్తాద్రి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక గురుకుల పాఠశాలతో పాటు వ్యవసాయశాఖ కార్యాలయంలోనూ జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా ఆవిష్కరణకు ముందు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది వందేమాతరం గీతాన్ని ఆలపించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. చిన్నారులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించేలా చిన్నారులు ప్రదర్శించిన వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గురుకుల పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రైవేటు పాఠశాలల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థుల ప్రదర్శనలు, దేశభక్తి కార్యక్రమాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

**ఎస్ఐఆర్‌లో ప్రతిభ చూపిన బీఎల్ఓలకు బహుమతులు.**

ఎడపల్లి మండలంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సకాలంలో నూటికి నూరు శాతం పూర్తి చేసిన బూత్ లెవల్ అధికారులను (బీఎల్ఓ) తహసీల్దార్ దత్తాద్రి అభినందించారు. విధులను సమర్థవంతంగా నిర్వహించిన బీఎల్ఓలకు బహుమతులు అందజేసి సన్మానించారు. ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా పనిచేసిన సిబ్బందిని ఈ సందర్భంగా అధికారులు అభినందించారు.

# ఎడపల్లి యువకుడికి ఉత్తమ ఉద్యోగి పురస్కారం



**ఎడపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎడపల్లికి చెందిన కందునూరి నవీన్ గౌడ్‌కు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నవీన్ గౌడ్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో విధి నిర్వహణలో చూపుతున్న ప్రతిభ, అంకితభావం, సేవలను గుర్తించి ఆయనను ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల నవీన్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. గత ఏడాది కూడా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్న ఆయనకు తాజాగా మరోసారి ఈ గుర్తింపు లభించడం విశేషం. వరుసగా రెండోసారి ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకోవడం పట్ల ఎడపల్లి వాసులు, సహచరులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పంచాయతీ కార్యదర్శులకు నగదు బహుమతులు




**బీర్కూర్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పంచాయతీ కార్యదర్శులను శనివారం ఘనంగా సన్మానించి నగదు బహుమతులు అందజేశారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిలో బీర్కూర్ పంచాయతీ కార్యదర్శి గంగారాం, బీర్కూర్ తండా పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, చించోలి పంచాయతీ కార్యదర్శి సచిన్‌లను అభినందించి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, మండల కార్యాలయ సిబ్బందితో పాటు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం**




**ఎల్లారెడ్డి, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో శనివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు జాతీయ జెండాలతో కళకళలాడాయి.స్థానిక మున్సిఫ్ కోర్టులో జడ్జి సుష్మ జెండా ఎగురవేసి జెండాకు వందనం చేశారు.ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ప్రభాకర్ జాతీయ జెండాను ఎగరావేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ తహెరా బేగం,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జాగ్జీవన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రేమ్ కుమార్ జెండా ఎగురవేశారు.డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసరావు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఎం.డి. షాకీర్ అహ్మద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో రాజారెడ్డి, ఎంఆర్సి భవనం వద్ద ఎంఈఓ రాజులు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ సుధామాధురి, ఐకేపి కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు జాతీయ జెండా ఎగురవేసి నివాళు లర్పించారు. ఎల్లారెడ్డి సొసైటీలో చైర్మన్ ఏగుల నర్సింలు, వెల్లుట్ల, మత్తమాల సొసైటీల చైర్మన్లు, ఉమ్మడి జిల్లా డిసీసీబీ డైరెక్టర్ కసాల శ్రీనివాస్ రెడ్డి జెండా ఎగురవేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ. సత్యనారాయణ, మైనార్టీ బాలుర గురుకుల కళాశాల, ఎస్టీ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్స్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని వీణాబాయి జెండా వందనం చేశారు. టీఎన్జీవోస్ తాలూకా అధ్యక్షులు మహిపాల్ టీఎన్జీవోస్ భవనం వద్ద, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సీడీపీఓ, అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో వార్డెన్లు జెండా ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి గీతాలు ఆలపించారు.

## భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**బోధన్ ఆగస్ట్ 15..** బోధన్ పట్టణంలోని బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 80.వ స్వతంత్రం దినోత్సవం వేడుకలు చాలా ఘనంగా నిర్వహించుకున్నారు భారతీయ జనతా పార్టీ ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తయినందుకు ఎర్రకోటపై గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు భారతచరిత్రలో మొట్టమొదటిసారిగా పూర్తి వందేమాతర గేయాన్ని ఆలపించడం చాలా హర్షనీయమని గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశము అభివృద్ధి పథంలో నడుస్తున్నందుకు దేశ ప్రజలందరూ ప్రధానికి మద్దతుగా నిలబడి దేశం కోసం అమరులైన వీరుల త్యాగాలని స్మరిస్తూ వారి అడుగుజాడలో నడవాలని కోరారూ బోధన్ పట్టణ ప్రజలకు మరియు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకి 80వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, కౌన్సిలర్ కోలిపాక రేణుక బాలరాజు, గుంత గంగాధర్, సీనియర్ నాయకులు ధర్మపురి, హనుమండ్లు చారి, ప్రధాన కార్యదర్శి మిర్జాపూర్ అరవింద్, పేరుక వెంకటేష్, కార్యదర్శి దేవకట్ట శివ, కోశాధికారి పప్పుల వేణు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్, దుర్గాప్రసాద్, గడ్డంశ్రీనివాస్, రవి, హరి, కస్పలింగం,లోశ్రీ అనిల్, రాము , నాగయ్య, ఫణి, సాగర్, శివ, రవికిరణ్, ఉదయ్, బిట్టు, చింటూ, తదితరులు పాల్గొన్నారు

## బీర్కూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..

**సర్పంచ్ ధర్మతేజ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ**




**బీర్కూర్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సర్పంచ్ ధర్మతేజ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ల అనంతరం వందేమాతరం, జాతీయగీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ ధర్మతేజ పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేశ్ పంతులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు బసవరాజ్ పటేల్, మియాపురం శశికాంత్, ఎంపీపీ రఘు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కుతాడి శంకర్, పంచాయతీ కార్యదర్శి గంగారం, వార్డు సభ్యులు ఆనంద్, కాజా, భాస్కర్, మహేష్, నవీన్, కొరిమే రఘు, దుంపల రాజు, చామకూర రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు




**గాంధారి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్, సెక్రటరీలు సామల రాజు, వంజరీ రాకేష్, యూత్ అధ్యక్షుడు సిందే నితిన్, ఉపాధ్యక్షులు పనుకంటి నవీన్, తాటిపాముల సత్యం, టౌన్ సెక్రటరీ అరెకటిక మోతిలాల్, సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల రాకేష్, గంగి రామకృష్ణ, పత్తి రవి, గంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన పట్టణంలోని ఆటోనగర్ కాలనీలో రోడ్డు చాలా అస్తవ్యస్తంగా తయారయింది..




**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు15...** బోధన్ పట్టణంలోని ఆటోనగర్ కాలనీలో వర్షం పడితే చాలా ఇబ్బందిగా ఉంది ఇప్పటికైనా పై అధికారులు మరియు బోధన్ ఎమ్మెల్యే గారు స్పందించి మా యొక్క కాలనీలో రోడ్డు వేయించాలని ఆటోనగర్ కాలనీ వాసులు ఆంద్రన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా బోధన్ ఎమ్మెల్యే మాపై దయవుంచి మీ యొక్క కాలనీలో రోడ్డు వేయించాలని ఆయనకు మేము కోరుకుంటున్నాం ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ మా ఏరియా కొచ్చి ఒకసారి విజిట్ చేసి మా యొక్క పరిస్థితిని చూసి మాకు మనం రోడ్డు వేయించాలని రాధిక సమయంలో పెద్ద పెద్ద పాములు తిరుగుతున్నాయని అలాగే ఇద్దరు వ్యక్తులకు కాటువేసేయని వ్యక్తులను వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్.ఆగస్ట్ 15...** బోధన పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో 80.వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యంగా బోధనార్డీవో విజయ కుమారి మునిసిపల్ చైర్మన్ తూముపద్మ శరత్ రెడ్డి తాసిల్దార్ బోధన్ టౌన్ ఆర్ఐ నాగేశ్వరరావువిట్టల్ ఏవో వెంకటేశం రెవిన్యూ శాఖ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ యొక్క జెండా పండుగ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు

## బోధన్ పట్టణంలోని పెద్ద హనుమాన్ మందిరంలో వంటశాల ఓపెనింగ్ చేయడం జరిగింది




**ప్రజా జ్యోతిబోధన్ ఆగస్టు 15..** బోధన్ పట్టణంలోని నర్సి రోడ్ లో గల పెద్ద హనుమాన్ మందిరంలో ఈరోజు వంటశాల రూమును ఓపెనింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది. మున్సిపల్ చైర్మన్ పద్మశరత్ రెడ్డి మరియు కౌన్సిలర్ ఆదినారాయణ దాము కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాన్ మందిర్ పూజారి ప్రవీణ్ కుమార్ మహారాజ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది భవన నిర్మాణ దాతలు. తోట దుర్గారాణి నరసింహారావు సత్యనారాయణ హనుమాన్ ప్రసాద్ వేరు మీరు ఈ వంటశాల గదిని నిర్మాణానికి 8 లక్షల రూపాయలు ఇచ్చి వంటశాలను నిర్మించడం జరిగింది

## కళా భారతి, కామారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** కామారెడ్డిలోని కళా భారతిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు వి. హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ రేషన్ సదుపాయాలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టి-రేషన్ మొబైల్ యాప్‌తో అనుసంధానించబడిన స్మార్ట్ రేషన్ కార్డుల్లో నకిలీలను, మోసాలను, దుర్వినియోగాన్ని నివారించేందుకు హోలోగ్రామ్‌లు, అదృశ్య యూవీ లోగోలు, ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్‌లు, గిల్లోచె నమూనాలు వంటి అధునాతన భద్రతా లక్షణాలను పొందుపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్డు ద్వారా లబ్ధిదారులు తమ డిజిటల్ కార్డును వీక్షించడం, క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా కార్డు ప్రామాణికతను ధృవీకరించుకోవడం, అర్హతలను తనిఖీ చేసుకోవడం, లావాదేవీల చరిత్రను పరిశీలించడం, ఫిర్యాదులను మొబైల్ ఫోన్ నుండే నమోదు చేయడం వంటి సదుపాయాలను వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు డిజిటల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఎం. మదన్ మోహన్, మున్సిపల్ చైర్మన్, లైబ్రరీ చైర్మన్, అసిస్టెంట్ కలెక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీఓ, జిల్లా పౌర సరఫరాల అధికారి, డిస్ట్రిక్ట్ మేనేజర్, ఇతర అధికారులు, చౌకధరల దుకాణాల డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు,కుల సంఘాలు, యువజన సంఘాల వద్ద జాతీయ త్రివర్ణ పతాకం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా మండల తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ ఉమలత, ఎంపీడీవో కార్యాలయంలో నాగేశ్వర్ గుప్తా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ సురేష్, ఐకెపి కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో, వెటర్నరీ హాస్పిటల్ నందు, ఆయా కుల సంఘాలలు, యువజన సంఘాలు, బ్యాంకులు, ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కేబీవీపీ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో, ప్రభుత్వ, ప్రభుత్వ కార్యాలయాలలో అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచులు, సెక్రటరీలు, పాలకవర్గ సభ్యులు ఘనంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని అంగరంగ వైభవంగా ఎగరవేయడం జరిగింది. స్వతంత్రం అనేది తరతరాలుగా అనుభవిస్తున్న స్వేచ్ఛ ఆనాటి మహనీయులు త్యాగాల ఫలితమే భారతదేశంలో సగర్వంగా చెప్పుకునే స్వేచ్ఛ స్వతంత్రాలు కలిగి బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందినన సందర్భంగా మనం జరుపుకుంటున్న ఈ ఆగస్టు 15 భారతదేశంలో జనంగా నిర్వహిస్తున్న ఘనమైన గణతంత్ర దినోత్సవం కనుక ఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణమని మేధావి వర్గం భావి పౌరులకు నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం పై వారిని ప్రేరేపించేలా ఉపన్యాసాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల, నాయకులు, గ్రామ ప్రజలు, పాఠశాల పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి తహసీల్దార్ కు ఉత్తమ అవార్డు



**ఎల్లారెడ్డి, ఆగస్టు- 15(ప్రజా జ్యోతి )** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తింపుగా ఎల్లారెడ్డి రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో ఎల్లారెడ్డి తహసీల్దార్ బి. ప్రేమ్ కుమార్, నాయబ్ తహసీల్దార్ మానస,గర్ధవర్ అజయ్ కుమార్,రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్లు శ్రీరామ్, మౌనిక, సర్వేయర్ మహమ్మద్ మహసీబుద్దీన్ మోయిజ్,ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ పార్వయ్య, రెవిన్యూ డివిజన్ హెచ్.హెచ్.పీ ఇమ్రాన్ లు ఉన్నారు. రెవెన్యూ పరిపాలనలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా వారికి ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా తహసీల్దార్ బి. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఈ పురస్కారం నాపై మరింత బాధ్యతను పెంచింది. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఇంకా కృషి చేస్తాను అని తెలిపారు. తహసీల్దార్‌కు ఉత్తమ అవార్డు లభించడంతో ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**--వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం**



**సదాశివనగర్, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు జాతీయ జెండాలతో కళకళలాడాయి మండల ఎమ్మార్వో కార్యాలయం ఆధ్వర్యంలో ఎమ్మార్వో సత్యనారాయణ. జెండా ఎగురవేసి జెండాకు వందనం చేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి గీతాలు ఆలపించారు.

## తహసీల్దార్ కు ఉత్తమ అవార్డు



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15(ప్రజా జ్యోతి )** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తింపుగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు, స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సమక్షంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో రామారెడ్డి తహసీల్దార్ బి. ఉమలత రెవెన్యూ పరిపాలనలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా వారికి ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా తహసీల్దార్ బి.ఉమలత మాట్లాడుతూ ఉత్తమ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఈ పురస్కారం నాపై మరింత బాధ్యతను పెంచింది. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఇంకా కృషి చేస్తాను అని తెలిపారు. తహసీల్దార్‌కు ఉత్తమ అవార్డు లభించడంతో రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి 30 వేల నష్టం



**ఎల్లారెడ్డి, ఆగస్టు 15( ప్రజా జ్యోతి )** విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన ఘటన శనివారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మంద్రూ ప్రకాష్‌కు చెందిన గేదె శనివారం సాయంత్రం పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్ ప్రమాదంలో మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు, ప్రకాష్ ఇంటి వద్దకు వచ్చిన డీటీఆర్ లైన్‌కు గేదె అనుకోకుండా తగిలింది. దీంతో తీవ్రమైన షాక్‌కు గురై అక్కడికక్కడే గేదె మృతి చెందిందని అన్నారు. ఈ ఘటనతో రైతు ప్రకాష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. చనిపోయిన గేదె విలువ సుమారు 30 వేల రూపాయలు ఉంటుందని రైతు తెలిపారు. విద్యుత్ స్తంభాల చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేయాలని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

## డోంగ్లి మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**డోంగ్లి ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆరు గంటల నుంచి విద్యార్థులు గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం జాతీయ జెండా వందనం నిర్వహించారు. విద్యార్థులు భారతమాత, మహనీయుల వేషధారణలో ఆకట్టుకున్నారు. తహశీల్, మండల పరిషత్, సొసైటీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలో జెండా వందనం నిర్వహించారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## విద్యార్థుల నృత్యాలు.. ఆకట్టుకున్న స్వాతంత్ర్య సమర నాటిక





**నిజాంసాగర్ ఆగస్టు 15 ప్రజా 3** నిజాంసాగర్ మండలంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వెల్గనూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, ఉపన్యాసాలతో ఆకట్టుకోగా.. స్వాతంత్ర్య సమరాన్ని కళ్లకు కట్టినట్లు చూపించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అచ్చంపేట ్రూజా ఛైర్మన్ నర్సింహరెడ్డి డెస్కులు, సర్పంచ్ సువర్ణ మోహన్ గౌడ్ గ్రంథాలయ ర్యాక్‌లు, ఉపసర్పంచ్ రాజు బీరువాను అందించారు. ఫ్రెండ్స్ ట్రస్ట్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని, విద్యార్థులను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కళా భారతి, కామారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** కామారెడ్డిలోని కళా భారతిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారు వి. హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ రేషన్ సదుపాయాలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. టి-రేషన్ మొబైల్ యాప్‌తో అనుసంధానించబడిన స్మార్ట్ రేషన్ కార్డుల్లో నకిలీలను, మోసాలను, దుర్వినియోగాన్ని నివారించేందుకు హోలోగ్రామ్‌లు, అదృశ్య యూవీ లోగోలు, ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్‌లు, గిల్లోచె నమూనాలు వంటి అధునాతన భద్రతా లక్షణాలను పొందుపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్డు ద్వారా లబ్ధిదారులు తమ డిజిటల్ కార్డును వీక్షించడం, క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా కార్డు ప్రామాణికతను ధృవీకరించుకోవడం, అర్హతలను తనిఖీ చేసుకోవడం, లావాదేవీల చరిత్రను పరిశీలించడం, ఫిర్యాదులను మొబైల్ ఫోన్ నుండే నమోదు చేయడం వంటి సదుపాయాలను వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు డిజిటల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఎం. మదన్ మోహన్, మున్సిపల్ చైర్మన్, లైబ్రరీ చైర్మన్, అసిస్టెంట్ కలెక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీఓ, జిల్లా పౌర సరఫరాల అధికారి, డిస్ట్రిక్ట్ మేనేజర్, ఇతర అధికారులు, చౌకధరల దుకాణాల డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



**ఎల్లారెడ్డి, ఆగస్టు -15(ప్రజా జ్యోతి )** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఎల్లారెడ్డి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్ భాగ్యవతి,ఏఎంసీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వన్నెల జెండాకు గౌరవ వందనం.. ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**నిజాంసాగర్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ రక్షక భట నిలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ ముువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు వేడుకల్లో పాల్గొన్నారు.

## చిన్న మల్లారెడ్డిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** చిన్న మల్లారెడ్డి గ్రామంలో 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భీమాయల లక్ష్మి రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భీమాయల లక్ష్మి రాజు మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, గ్రామంలో విద్య, పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. యువత విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ నిర్వాహకులు వారికి ప్రోత్సాహం అందించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి రాజేందర్, గ్రామ సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ మహిళా సంఘాల సభ్యులు, మండల అధ్యక్షురాలు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ల గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరగడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు పిలుపునిచ్చారు.

## షీ టీమ్ తరపున తోట సౌజన్యకు ఉత్తమ సేవా పురస్కారం




**కామారెడ్డి టౌన్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా షీ టీమ్ తరపున మహిళలు, బాలికల భద్రత కోసం అంకితభావంతో సేవలు అందిస్తున్న తోట సౌజన్యకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. మహిళల రక్షణ, బాలికల్లో అవగాహన కల్పించడం, మహిళలకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. షీ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో తోట సౌజన్య చురుకుగా పాల్గొంటూ మహిళలు, బాలికలకు అందుబాటులో ఉన్న భద్రతా చర్యలు, చట్టపరమైన హక్కులు, వేధింపుల నుంచి రక్షణ పొందే విధానాలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, ఎలాంటి ఇబ్బంది ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను ఆశ్రయించాలని సూచిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో షీ టీమ్‌లు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. మహిళలు, బాలికలకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్న షీ టీమ్ సిబ్బంది సేవలను పలువురు అభినందించారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం పట్ల తోట సౌజన్యకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళలు, బాలికల భద్రత కోసం మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, సమస్యలు ఎదురైనప్పుడు మౌనం వహించకుండా పోలీసులను సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు.

## క్యాసంపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మున్నూరు కాపు పెద్ద సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండల పరిధిలోని క్యాసంపల్లి గ్రామంలో మున్నూరు కాపు పెద్ద సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పెద్ద సంఘం ప్రతినిధులు, సంఘ పెద్దలు, సభ్యులు కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామంలో ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గ్రామంలో విద్య, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పరస్పరం సహకరించుకోవాలని, యువత విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలో దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పెద్ద సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పెద్ద సంఘం ప్రతినిధులు, సంఘ పెద్దలు, సభ్యులు, యువకులు, గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# మరో స్వాతంత్ర్య ఉద్యమం అవసరం

**సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగధనులు తమ జీవితాలను అర్పించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సాధించిన స్వాతంత్ర్య ఫలాలను నేటి తరాలు పూర్తిస్థాయిలో అనుభవించలేకపోతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై మరో స్వాతంత్ర్య ఉద్యమం తరహా ప్రజా పోరాటం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు ఎన్నో త్యాగాలు చేసి దేశానికి స్వేచ్ఛను అందించారని, అయితే స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా సామాన్య ప్రజల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యారంగం తీవ్ర సమస్యలను ఎదుర్కొంటోందని అన్నారు. భావితరాలకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన పాఠశాలలు, మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వేలాది పాఠశాలలకు సరైన భవనాలు, సౌకర్యాలు లేని పరిస్థితి కొనసాగుతుండగా, మరోవైపు కోట్లాది రూపాయలు ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. చదువుకున్న యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ఎన్నో ఏళ్లుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రైతులకు భరోసా కల్పించే విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని, వారి సమస్యలను పరిష్కరించకుండా మరింత భారాన్ని మోపే విధానాలను తీసుకురావడం సరికాదన్నారు.

అలాగే దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు కనీస భద్రత, హక్కులు కల్పించకుండా కొత్త కార్మిక చట్టాల పేరుతో వారి హక్కులను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికులు సృష్టిస్తున్న సంపదను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మళ్లించే విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలపై వివక్ష ఇంకా కొనసాగుతోందని, మహిళలపై దాడులు, హింసకు అడ్డుకట్ట పడటం లేదని అన్నారు. మహిళలను బలహీనులుగా చూసే భావజాలానికి వ్యతిరేకంగా సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

పత్రికా స్వేచ్ఛపై కూడా ఆందోళన వ్యక్తం చేసిన చంద్రశేఖర్, ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటులో ప్రజా సమస్యలపై సమగ్ర చర్చలు జరగాలని, ప్రజల ప్రశ్నలకు ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని అన్నారు. జవాబుదారీతనం, పారదర్శకత ప్రజాస్వామ్యానికి ప్రాణాధారమని పేర్కొన్నారు.

పేద, సామాన్య ప్రజల జీవన పరిస్థితులు మరింత కష్టతరంగా మారుతున్నాయని ఆయన అన్నారు. తిండి, ఆరోగ్యం, గృహ వసతి వంటి ప్రాథమిక అవసరాల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ధరలు పెరుగుతున్న సమయంలో ఆదాయాలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూపాయి విలువ పడిపోవడం, పెరుగుతున్న ధరలు వంటి అంశాలు సామాన్యులపై అదనపు భారాన్ని మోపుతున్నాయని అన్నారు.

ప్రజలు తమ ఆర్థిక సమస్యలపై ఏకమై పోరాటాలు చేయకుండా కులం, ప్రాంతం, మతం, జాతి పేరుతో అనైక్యతను సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చంద్రశేఖర్ ఆరోపించారు. మతోన్మాద రాజకీయాల వల్ల ప్రజల మధ్య విభేదాలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. కార్పొరేట్ శక్తులు, మతోన్మాద రాజకీయాల మధ్య ఏర్పడుతున్న సంబంధాలను ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలు, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా సోషలిస్టు భావజాలాన్ని, మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక భావాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని, దేశ ప్రజాస్వామ్య, లౌకిక విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, మోహన్, బైరయ్య, రజినీకాంత్, నాగరాజు, రమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాసంపల్లి తండా అంగన్వాడీ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కామారెడ్డి టౌన్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాలోని అంగన్వాడీ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడీ కేంద్రం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధితో పాటు పిల్లలకు మెరుగైన విద్య, పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సమక్షంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం సందడిగా సాగింది. చిన్నారులకు దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య ఉద్యమం ప్రాధాన్యత గురించి వివరించారు. చిన్నారులు జాతీయ జెండాలతో కార్యక్రమంలో పాల్గొని ఆకట్టుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలో ప్రజలందరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. దేశం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుకన్య, ఆయమ్మ, గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**గాంధారి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రేణుక చౌహాన్ జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కామారెడ్డి ఎంపీడీవో హెప్సిబా రాణి ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హెప్సిబా రాణి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చూడటం, ప్రజల సమస్యలను పరిష్కరించడం అధికారుల ప్రధాన బాధ్యత అని ఆమె అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యాలయ సిబ్బంది దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవ పట్ల తమ బాధ్యతను గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఎంపీవో త్రివేద్, ఏపీవో అన్నపూర్ణ, పీజీఎస్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

## రాఘవపూర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల్ నరేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవీలత, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా గ్రామ సంఘాల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తి నినాదాలు మార్మోగాయి. గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బిచ్కుందలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**జెండా ఎగురవేతలు, ర్యాలీలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**

**బిచ్కుంద ప్రతినిధి ఆగష్టు 15: (ప్రజాజ్యోతి )** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని బిచ్కుంద పట్టణ కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్ లో జెండా ఎగురవేత: ఉదయం 7:35 గంటలకు లిబిచ్కుంద రక్షకభట నిలయంలో జ× రవి, ా× రాజు, ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

మున్సిపల్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో: బిచ్కుంద మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావులి ఆధ్వర్యంలో చైర్మన్ సీమ శెట్కార్‌లి జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.

గోపాలకృష్ణ, తహసిల్దార్ కార్యాలయంలో వీ=ా వేణుగోపాల్‌లి జెండా ఎగురవేసి వచ్చిన సిబ్బంది, ప్రజాప్రతినిధులకు మిఠాయి, అరటి పండ్లు పంపిణీ చేశారు.

వీజూ కార్యాలయంలో ఎంఈఓ ఆనంద్ కుమార్‌లి జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

**వివిధ సంస్థల ఆధ్వర్యంలో:**

1. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండేలి కార్యాలయంలో జెండా ఎగురవేసి మిఠాయి పంపిణీ చేశారు.
2. మినీ ట్యాంక్ బండ్ వద్ద భూమి ఫౌండేషన్ అధ్యక్షులు బసవరాజ్ పటేల్‌లి ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఇచ్చారు.
3. ప్రభుత్వ ఆసుపత్రిలోలి ఘనంగా జెండా ఎగురవేశారు.
4. శివాజీ చౌక్-ాదీపూ గద్దె వద్ద-ాదీపూ సభ్యులులి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.
5. ప్రధాన కూడలిలోని అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాల వద్దలి జెండా ఎగురవేశారు.
6. దీజీూ మండల అధ్యక్షుడు శెట్టిపల్లి విష్ణులి ఆధ్వర్యంలో తిరంగా పతాకం ఎగురవేశారు.

**పాఠశాలలు, ర్యాలీ:** పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల మధ్య జెండా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే అశోక్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి విద్యార్థులు దేశభక్తి ఉపన్యాసాలను తెలిపారు. ప్రధాన పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి “భారత్ మాతాకీ జై” నినాదాలతో హోరెత్తించారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. పట్టణమంతా జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో సందడిగా మారింది.

# ఇస్రోజీవాడిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**కామారెడ్డి టౌన్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా వేడుకలు జరిగాయి. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, మహిళా సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే పీఏసీఎస్ డైరెక్టర్ చిన్న సాయిలుతో పాటు పలువురు గ్రామ ప్రముఖులు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని నాయకులు సూచించారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్య, పారిశుధ్యం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ల వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు విద్యార్థులను అభినందించారు. జాతీయ పండుగను పురస్కరించుకుని గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాబ్దిపూర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కామారెడ్డి టౌన్ , ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగం, గ్రామ మహిళా సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారు చూపిన దేశభక్తి, సేవాభావం, ఐక్యతా స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రతిభను సర్పంచ్, ఉపాధ్యాయులు, అధికారులు అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసింది. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఐకేపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**గాంధారి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణ పతాకానికి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.గాంధారి మండలంలోని చద్మల్‌తాండ గ్రామ మహిళా సమైక్య భవనంలోనూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మాలి సేవ్--నారాయణ, గ్రామ సర్పంచ్ దేవిసింగ్, అమర్‌సింగ్ నాయక్, జగదీష్ నాయక్, రాతిరాం, వీవో శ్రావణి, గ్రామ పెద్దలు గర్దాస్, నారాయణ, దర్బార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా సేవలో మరింతఅంకితభావంతో పనిచేద్దాం

**వనపర్తి :** జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్పీ80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ,ఘనంగా నిర్వహించారు ఎస్పీ ఉదయం 8:45 గంటలకు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, వారి త్యాగాలు, స్ఫూర్తి మనందరికీ ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశం స్వాతంత్ర్యం సాధించిన అనంతరం అనేక రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఎస్పీ తెలిపారు.

## లింగాయపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల పరిధిలోని లింగాయపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా వక్తలు సూచించారు. సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. దేశ అభివృద్ధిలో గ్రామీణ ప్రాంతాల పాత్ర ఎంతో ముఖ్యమని, గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సమష్టిగా సహకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శిరీష, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా గ్రామంలో దేశభక్తి నినాదాలు మార్మోగగా, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## గూడెం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల పరిధిలోని గూడెం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంగీతతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంఘాల సభ్యులు, మహిళా మణులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను పలువురు స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. యువత విద్య, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామ ప్రజల ఐక్యతతో గూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడంతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

## లింబూర్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం**





**డోంగ్లి ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి, ప్రజా ప్రతినిధులు,అధికారులు, గ్రామ పెద్దలు , వార్డ్ సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...... దేశ స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.గ్రామంలో ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గ్రామంలో విద్య, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పరస్పరం సహకరించుకోవాలని, యువత విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలో దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శివ రెడ్డి, ఉప సర్పంచ్ సంతోష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శశిధర్,ఫీల్డ్ అసిస్టెంట్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు,వార్డ్ సభ్యులు,యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**కామారెడ్డి టౌన్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా విద్యార్థులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని, వారి ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చప్పట్లతో అభినందనలు తెలిపారు.

**క్రీడా పోటీల విజేతలకు బహుమతులు**

పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. విజేతలకు బహుమతులు అందజేస్తూ ఉపాధ్యాయులు వారిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి భావనతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం పెంపొందించేందుకు పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# శ్రీ ఆదివార స్వామి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి



**కమాన్ పూర్** : కమాన్పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ అన్నారు. ఈ మేరకు శ్రీ ఆదివర్హా స్వామి ప్రాంగణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈనెల 23 నుండి 26వ తేదీ వరకు కమాన్ పూర్ మండల కేంద్రంలో జరిగే స్వామివారి జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు శీను బాబు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వీరితో పాటు ప్రభుత్వ విప్ విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ సిపి అంబర్ కిషోర్ఝా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి జిల్లా డిసిపి రామ్ రెడ్డి అదనపు కలెక్టర్ శ్రీరాములు, మంథని ఆర్డిఓ సురేష్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సింగరేణి జిఎంలు సుంకరి మధుసూదన్ ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ ఆది 2 జిఎం లక్ష్మిపతి గౌడ్ అలాగే ఎన్టీపీసీ జిఎం లకు ఆహ్వాన పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు , వీరితోపాటు స్థానిక తహసిల్దార్ ముస్త్యాల వాసంతికి ఎంపీడీవో సాదినేని ప్రియాంకకు ఎంపీడీసీఎల్ కిడి ఈ ప్రభాకర్కు ఏ డి ఈ వెంకటనారాయణ కి మండల సర్పంచులకు మరియు వివిధ పార్టీల నాయకులకు ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రాలు అందజేయడం జరిగింది అని తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై దీని విజయవంతం చేయాలని మా పాలకవర్గం తరపున కోరుచున్నాము అని అన్నారు. అలాగే స్వామివారి విశిష్టతను ప్రముఖ పూజారి రామానుజన్ తెలియజేశారు. ఈనెల 23న ఆదివారం విష్ణు సహస్రనామ పారాయణం అంకురార్పణ రక్షాబంధనం నృత్యం గ్రహణం, 24న విద్యాభిషేకం గోపూజ ఆదివారహవనము 25న నిత్యాభిషేకం శ్రీ ఆదివార స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 26న 108 కలశములతో అభిషేకం నిర్వహించబడునని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆదిమర స్వామి ప్రాంగణంలో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ దామోదర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తీగల రాజయ్య గౌడ్ ,పిల్లి రాజు ,మల్యాల మల్లేష్ ,బూస శ్రీనివాస్ ,కొంత శ్రీనివాస్ ,చాట్ల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అలాగే అసంపూర్తిగా ఉన్న రోడ్డుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 90 లక్షల రూపాయలు మంజూరు చేయించి పూర్తి చేయించడం జరిగింది. వారికి మా పాలకవర్గాలకు తరపున ధన్యవాదాలు అని చైర్మన్ అన్నారు.

# బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పోలీసులు**

**బద్వేలు** బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి వేడుకల్లో వివిధ పార్టీల రాజకీయ నాయకులు అధికారులు పోలీసులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఈ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. విద్యార్థులు జాతీయ జెండాలు చేత పట్టుకొని బద్వేలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ ఆర్డీఓ బద్వేల్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారి ఏ. చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మునిసిపల్ కమిషనర్ యం. కృష్ణ సి.సుమన్ రెడ్డి , మున్సిపల్ మేనేజర్ బి. హరినాథ్ రెవెన్యూ ఆఫీసర్ గంగారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్ జి.రమణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, ప్రజాసేవ వంటి అంశాల్లో సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పురపాలక సంఘంలోని వివిధ విభాగాల అధికారులు, స్వర్ణ వార్డు సిబ్బంది, మెప్మా కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. దేశభక్తి, జాతీయ సమైక్యత మరియు ప్రజాసేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.



## గాంధారిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**గాంధారి, ఆగస్టు 15(ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు జాతీయ జెండాలతో కళకళలాడాయి. ప్రజలు, విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రేణుక చౌహన్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వర్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. గాంధారి గ్రామ పంచాయతీలో రేణుక, సంజీవ్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ పరమేష్ జెండా ఎగురవేశారు. పోలీస్ స్టేషన్లో అధికారులు జాతీయ జెండాకు వందనం చేశారు. అటవీ శాఖ కార్యాలయంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొజ్జం అలీఖాన్ జెండా ఎగురవేశారు. గాంధారి సొసైటీలో చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, ముధేల్లి సొసైటీలో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కేజీబీవీలో ప్రత్యేక అధికారి శిల్ప జెండా వందనం చేశారు. ఐకేపీ కార్యాలయం లో జెండా ఎగురావేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. మండల కేంద్రం లోని ఎం ఈ ఓ ఆఫీస్ లో జాతీయ జెండా ను ఎగురా వేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## రాజ్ గోపాల్ రెడ్డికి కేటీఆర్ సపోర్ట్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5-6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిపై పోరాడతానని హెచ్చరించారు. తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని అన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిబంధనలు కఠినంగా పెడుతున్న ప్రభుత్వం భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న రాజగోపాల్ రెడ్డి మాటలు నిజమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారని చెప్పారు. తెలంగాణను రాహుల్ గాంధీ, ఏఐసీసీకి ఏటీఎంగా మార్చుకున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోదీ రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని చెబుతున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. మరి అలాంటి ఆరోపణలు వస్తున్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు జరిగినా ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించలేదన్నారు.

## ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దంపతులు.

**వనపర్తి. :** హైదరాబాద్ ఎల్బీనగర్లోని అమరావతి బ్యాంకెట్ హాల్లో వనపర్తి మాజీ మార్కెట్ చైర్మన్ కూచూరు లక్ష్మారెడ్డి కుమార్తె స్ఫూర్తి, నివశిష్ట్ల ఎంగేజ్మెంట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి, నివశిష్ట్లు సుఖసంతోషాలతో, ఆనంద ఐశ్వర్యాలతో నిండిన దాంపత్య జీవితాన్ని కొనసాగించాలనిమాజీ మంత్రి దంపతులు ఆకాంక్షించారు. మాజీ మంత్రి వెంట× విగ్నేష్ రెడ్డి , సింగిరెడ్డి ప్రత్యూష రెడ్డి , శశివర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘ రెడ్డి.**

**వనపర్తి :** వనపర్తి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిం చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు తిరుమల హిల్స్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, అనంతరం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ తదితర మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని పేర్కొన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందింది. స్వాతంత్ర్యం అనేది కేవలం వేడుక మాత్రమే కాదని, దేశ ప్రజల హక్కులు, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు మరియు దేశ సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాల్సిన రోజని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని మరింత బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967